**కథ**

# మంద

**–సలీం**

శుక్రవారం సాయంత్రం–

ఇంటి అరుగు మీద తీరిగ్గా కూర్చుని తన మూడేళ్ళ కొడుకుతో ముచ్చట్లాడుతున్నాడు ఖాసిం. అతనికి మగపిల్లలంటే ఇష్టం. నిఖా అయి కొత్తగా కాపురానికొచ్చిన భార్యతో మొదటి రోజే చెప్పాడు – మగ పిల్లల్నే కనాలని – లేకపోతే తలాక్ ఇచ్చేస్తానని.

ఖాసిం తాపీ పని చేస్తాడు. దాంతోపాటు తన తండ్రి నుంచి సంక్రమించిన అర ఎకరం మెట్టలో కూరగాయలు పండిస్తాడు. కొడుకులు పుడితే తన పనిలో చేదోడు వాదోడుగా వుంటారని ఆశ. కానీ వరుసగా నలుగురు ఆడపిల్లలు పుట్టేటప్పటికి బెంబేలెత్తిపోయి అల్లాను మొక్కుకున్నాడు– మగ పిల్లాడు పుడితే పొట్టేలును కోసి పది మందికీ పంచుతానని. అల్లా అతని మొర ఆలకించాడో లేక అతని భార్య పడే కష్టాల్ని చూడలేక కరుణించాడో కానీ ఐదో కాన్పులో మగపిల్లాడు పుట్టాడు.

'ఖాసిం చాచా ! నిన్ను నమాజ్ అయ్యాక బాబా రమ్మన్నాడు" ఎదురుగా కరీం కొడుకు రొప్పుతూ నిలబడ్డాడు.

"ఎందుకూ?"

"ఏమో – పేటలో అందరికీ చెప్పమన్నాడు. ఏదో బాత్ చీత్ చేయాలట!అంటూ వాడు అదే పరుగుతో పక్కింటి వైపుకెళ్ళాడు.

అందర్నీ పిలుస్తున్నాడని తెలిశాక ఖాసిం మనసు కొద్దిగా కుదుట పడింది. తాను కరీంకి ఇంకా వేయి రూపాయిలు బాకీ వున్నాడు. ఎప్పుడో ఇంటి మరమ్మతులకని తీసుకున్న అప్పు. ఎంత తీర్చినా వడ్డీతో కలిపి ఇంకా వేయి రూపాయిలు తీర్చాల్సి వుంది.

ఇస్లాంపేటలో వున్న నాలుగొందల ముస్లిం కుటుంబాల్లో కరీం ఒక్కడే డబ్బూ, పలుకుబడీ గల వ్యక్తి. ముస్లింలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం కరీం దగ్గరకు పరుగెత్తుతారు. అతను కాంట్రాక్టులు చేస్తుంటాడు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికయినా పనులు కావల్సి వస్తే చేయించి పెడతాడు. ఈసారి మునిసిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా పోటీ చేయాలనుకుంటున్నాడు.

అంతటి పెద్దమనిషి పిలిస్తే రానని చెప్పే ధైర్యం ఎవరికుంటుంది? ఖాసిం మగరిబ్ నమాజ్ చేసుకుని కరీం ఇంటికెళ్ళేటప్పటప్పటికి దాదాపు రెండు వందల మంది జంపఖానాల మీద కూర్చుని వున్నారు.

ఖాసిం ని చూడగానే, "క్యా ఖాసిం భాయ్! పిల్లలెలా వున్నారు?" అని పరామర్శించాడు కరీం. అతనికి ప్రజల నాడి తెలుసు. అందుకే వచ్చిన ప్రతి వ్యక్తినీ పేరున పలకరించాడు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు. వచ్చిన వాళ్ళందరికీ "ఖీర్" ఇవ్వటానికి ఇద్దర్ని పురమాయించాడు.

తను ఆశించినంత మంది వచ్చాక, ఓసారి గొంతు సవరించుకుని, వాళ్ళనుద్దేశించి మాట్లాడటం ప్రారంభించాడు కరీం.

"భాయియోం – మనందరిదీ ఒకే మతం – ముస్లిం మతం. మనందరిదీ ఒకే జాతి. శ్రామిక జాతి. మనం చేసుకునే కూలి నాలితో వచ్చే డబ్బు మన తిండికే సరిపోవటం లేదు. ఆ విషయం మనందరికీ తెలుసు. కానీ ఆడ పిల్లల



నిఖాలు చేయకుండా ఆపగలమా? మగ పిల్లలకు సున్తీ చేయించకుండా వుండగలమా? వీలుకాదు. ఇలాంటి ఖర్చుల కోసం మనం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అందుకే కష్టమో, నష్టమో మన సంపాదనలోంచి కొంత డబ్బుని దాచి పెట్టటడం మనకు తప్పనిసరి" ఆగి అందరి వైపూ ఓసారి పరిశీలనగా చూశాడు.

"అందరికీ ఖచర్ అందిందా? ఇంకా కావలన్నా అడగండి. మొహమాట పడకండి. ఇది మీ ఇల్లే అనుకోండి" అని మళ్ళీ తను చెప్పదల్చుకున్న విషయంలోకి వెళ్ళాడు.

"మనం బ్యాంకుల్లో దాచుకుంటే ఇచ్చే వడ్డీ పది శాతం. చిట్టీ వేసుకుందామంటే దేన్ని నమ్మాలో, దేన్ని నమ్మకూడదో తెలీని పరిస్థితి. అదీ లెక్క వేసుకుంటే ఇరవై శాతం దాటదు. మనలాంటి బడుగు జీవుల అవసరాలు తీర్చటానికే 'సహారా షీప్ ఫార్మ్స్' అనే కంపెనీ పుట్టింది. ఇందులో మనం మూడు వేలు పెట్టుబడి పెడితే, అది ఆరేళ్ళకు పదివేలవుతుంది. అంటే మన మూడు వేలు పోను పన్నెండు వేలు లాభం. వడ్డీ ఎంత పడిందో తెలుసా? అరవై శాతం. నాకు తెలిసి ఇంత చక్కటి స్కీం ఈ మధ్య కాలంలో ఎప్పుడూ రాలేదు. మన డబ్బు ఎంత భద్రంగా వుంటుందో, అది మనకూ, కంపెనీకి ఎలా లాభాలు తెస్తుందో వివరింగా చెబుతాను.

వడ్డీ మాటికి అరవై ఆరు రూపాయిలు అని వినేటప్పటికి అందరి మొహాల్లో ఉత్సాహం ఉబుకుతోంది. అందరిలో ఉత్కంఠ- స్కీం గురించి పూర్తి వివరాలు తెల్సుకోవాలని.

"మన మూడువేల పెట్టుబడితో కంపెనీ ఓ ఆడ గొర్రెను కొంటుంది. గొర్రె కడుపుతో వుండే కాలం ఐదు నెలలే. దానికో ఆడ గొర్రె, మరో మగ గొర్రె పుట్టాయనుకుందాం. ఓ సంవత్సరం తిరిగే సరికి మొదటి గొర్రే, దానికి పుట్టిన ఆడ గొర్రె ఈతకు వస్తాయి. మరలా వీటికి ఓ ఆడ గొర్రె, మరో పొట్టేలు పుట్టాయనుకుందాం. ఇలా లెక్కలు వేసుకుంటూ పోతే ఆరు సంవత్సరాల య్యేటప్పటికి మగ గొర్రెలూ, ఆడ గొర్రెలూ కలిపి ఎన్ని డజన్లు అవుతాయో మీరే లెక్కవేసుకోండి. అకాల మరణానికి లోనయ్యే వాటిని లెక్కలోంచి తీసేస్తే డెబ్బై పైనే మిగుల్తాయి. కిలో మాంసం ధర ఎలా మండి పోతోందో మీకూ తెలుసు. ఇవి ఎనభై వేల పైనే ధర పలుకుతాయి. వీటి దాణాకయ్యే ఖర్చు పోను, వాళ్ళ లాభం వుంచు కుని, మన పదిహేను వుప్పుల్లో పెట్టి ఇస్తారు. ఇందులో కంపెనీ నష్టపోయే ప్రసక్తే లేదని గొర్రెల గురించి ఏ మాత్రం జ్ఞానం వున్న వారి కయినా అర్ధమౌతుంది. ఏమంటారు?" అన్నాడు.

అందరూ అవునన్నట్టు తలలూపారు.

"మీ తరపున నేను మాట్లాడి మనకో ప్రత్యేక సదుపాయం కల్పించటానికి కంపెనీ వారిని ఒప్పించాను. అదే మంటే ఇందులో చేరే ప్రతి ముస్లిం సోదరునికి రాబోయే బక్రీద్ నాడు ఒక పొట్టేలు 'తోఫా' కింద ఇవ్వబడుతుంది".

అందరూ చప్పట్లు కొట్టారు.

"బక్రీద్ ఇంకా తొమ్మిది నెలలుంది. పొట్టేలు ధర వేయి రూపాయిలుందని మీకు తెలుసు. అంటే మనం కట్టే మూడు వేలల్లో తొమ్మిది నెలలు తిరిగే సరికి మనకు వేయి రూపాయిలు తిరిగి వచ్చేస్తాయి. ఎంతటి బంగారం లాంటి అవకాశమో చూశారా..అందుకే నేను మొత్తం ఐదు యూనిట్లు తీసుకున్నా. ఆదివారం ఉదయం కంపెనీ వాళ్ళ వ్యాన్ వస్తుంది. మీరందరూ తయారుగా వుంటే, మిమ్మల్ని పిల్చుకెళ్ళి వాళ్ళ ఫార్మ్‌లో గొర్రెల్ని ఎలా పెంచుతుందీ చూపిస్తారు. మీకేమైనా సందేహాలున్నా వాళ్ళని అడగవచ్చు. ఒక్కొక్కరూ ఎన్ని యూనిట్లు తీసుకుంటారో సోమవారం సాయంత్రం లోపల నాకు చెబితే మంచిది. నేను మీ శ్రేయోభిలాషిగా చెప్పేదొకటే, ఇటువంటి అవకాశం పోతే మరలా రాదు. ఆలోచించి అడుగు ముందుకేయండి" అని ముగించాడు.

అతను వాడిన స్వచ్ఛమైన ఉర్దూ భాషకు, అతని వాక్పటిమకు మంత్ర ముగ్ధులై చిన్న జనాలు నిద్ర లోంచి లేచినట్టు లేచారు. కరీం మాటలు అతనిచ్చిన పాయసం అంత తీయగా వున్నాయి వాళ్ళకు.

మూడువేల పెట్టుబడి పెడితే ఆరేళ్ళకు పది హేను వేలు ఇస్తారు. అది కూడా ముందే చెక్కు రాసి, ఆరేళ్ళ తర్వాతి తారీఖు వేసి ఇస్తారు. ఇదేదో చాలా బావుందనిపించింది ఖాసిం మనసుకు. మగ పిల్లాడు పుట్టి మూడేళ్ళయినా తన మొక్కు అలానే వుండిపోయింది. ప్రతి సంవత్సరం పొట్టేలు కొనాలనుకోవటటం- ఆర్థిక పరిస్థితి అనుకూలించక వాయిదా వేసుకోవటం జరుగుతోంది. ఈమధ్య అతని భార్యకు నలతగా వుంటోంది. ఎంత మంది హకీంలకు చూపించినా నయం కావటం లేదు. "మొక్కు తీర్చుకోక పోవటం వల్లనే ఇలా జరుగుతోంది" అని అతని భార్య పోరటంలో నిజం వుందేమోననిపిస్తోంది ఖాసింకు.

ఇప్పుడు కరీం పథకం వల్ల ఆరేళ్ళలో పెళ్ళి కెదిగే తన మొదటి కూతురి పెళ్ళి గురించి నిశ్చింతగా వుండవచ్చు, మొక్కూ తీర్చుకోవచ్చు. ఆలోచించే కొద్దీ అతనిలో ఉత్సాహం...

ఎటొచ్చీ మూడు వేలు ఎలా జమ చేయాలనే విషయం అతని ఆలోచనకు అందటం లేదు.

*** *** ***

ఆదివారం ఉదయం: కరీం ఇంట్లో సందడిగా వుంది. ఇంటి ముందు నీలం రంగు వ్యాన్ ఆగి వుంది. వచ్చేవాళ్ళందరికీ పని కుర్రోడు చాయ్‌లు అందిస్తున్నాడు.

"అందరం ఒకే ట్రిప్‌లో వెళ్ళటానికి వీలు కాదు. మొదటి సగం మంది ఎక్కండి. మిగతా సగం రెండో ట్రిప్‌లో వెళ్ళవచ్చు" అన్నాడు కరీం.

చాయ్‌లు తాగటం అయిన వాళ్ళందరూ ఎగుడ్డారు. మనసులోని ఆత్రుత అణుచుకోలేక ఖాసిం కూడా వాళ్ళతో పాటు బొరపడ్డారు. పాతిక మందికి మించి పట్టని ఆ వ్యాన్‌లో దాదాపు యాభై మంది క్రిక్కిరిసిపోయి నిలబడ్డారు.

ఊరికి రెండు కిలో మీటర్ల దూరంలో ఓ చోట ఆగింది వ్యాన్. అక్కడ షామియానా వేసి వుంది. దిగుతూనే చుట్టూ పరికించి చూశాడు ఖాసిం



అతని అర ఎకరం పొలం కను చూపు దూరంలో కనిపిస్తోంది. 'పొలానికి వచ్చినప్పుడల్లా గొర్రెల్ని చూసుకోవచ్చు' అనుకున్నాడు ఖాసిం. షామియానాకు పక్కనే బొంగుల్తో కట్టిన దడి వుంది. దాన్లో వందకు పైగా గొర్రెలున్నాయి. తెల్లటి ఆకులున్న గుబురు పొదల్లా ఒక దాని కొకటి ఆనుకుని.

రెండో ట్రిప్‌లో మిగతా వారు వచ్చారు. వందకు పైగా హాజరైనా జనాలు షామియానా కింద కుర్చీల్లో కూర్చున్నారు. సూటూ, బూటూ వేసుకుని, టై కట్టుకుని హుందాగా వున్న వ్యక్తి కారులో వచ్చాడు. కరీం అతనితో పాటే వున్నాడు.

సూట్లో వున్న వ్యక్తి అందర్నీ ఉద్దేశించి మాట్లాడాడు. ఈ పథకంలో చేరటం వల్ల ఎన్ని లాభాలున్నాయో వివరించాడు. మేకలు చెట్ల మీది ఆకుల్ని కూడా అందుకుని తినగలవు కాబట్టి రోగాలు రావనీ, గొర్రేలు తల ఎత్తకుండా దొరికినవే తింటాయి కాబట్టి జబ్బులొచ్చి తొదరగా చచ్చిపోతాయనే అపోహ వుంది. అది నిజం కాదు. మేం కొనేవి మేలు రకం గొర్రెలు. దక్కన్ జాతివి. వీటికి బలవర్ధకమైన దాణా పెడతాం. గొర్రెల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకునేందుకు నిపుణులైన ఇద్దరు పశువుల డాక్టర్లను పెట్టాం. పశు సంవర్ధక శాఖలో ముప్ఫయేళ్ళ అపార అనుభవం గడించి డిప్యూటీ డైరెక్టర్ హోదాలో రిటైరైన విజయరాంరెడ్డి మా సలహాదార్లలో ముఖ్యులు. అదుగో..మీక్కనిపించే ఆ వంద ఎకరాల పొలం వీటి దాణాకవసరమైన గడ్డి, మొక్కలు పెంచడానికి వాడుతున్నాం..

అతను ఇలా మాట్లాడుతున్నప్పుడే గొర్రెల్ని మేత కోసం వదిలారు. ఖాసిం వాటిని ఆసక్తిగా గమనిస్తున్నాడు: అవి తలలు ఒంచుకుని ఒకదాని కాళ్ళ మధ్యలో మరొకటి తల రికిస్తూ మెల్లగా నడుస్తున్నాయి. వాటి కోసం కట్టిన దడికి యాభై గజాల దూరంలో చిన్న గుంట లాంటిది వుంది. మొదటి గొర్రె అందులో కాలేసి పడి ముందుకు కదిలింది. మిగతా గొర్రెలన్నీ ఆ గుంటలో కాలేసి పడి పొలం వైపునకు కదిలాయి. ఆ దృశ్యం చూడ్డం చాలా సరదాగా అన్పించింది ఖాసింకు. నవ్వొచ్చింది కూడా.

"క్యా ఖాసం భాయ్! ఎన్ని యూనిట్లు కొంటున్నావ్?"

ఆ ప్రశ్న విన్పించిన దిశగా తలెత్తి చూస్తే ఎదురుగా కరీం. సూటువాలా మాట్లాడడం అయిపోయినట్టుంది. అందరూ ఒకేసారి మాట్లాడుతున్నట్టు రణగొణ ధ్వని.

"ఎన్నో తీసుకోవడానికి డబ్బెక్కడిది? ఒక్కటైనా తీసుకుందామని ఆలోచిస్తున్నా".

"నీకు నల్గురు ఆడపిల్లలున్నారు. నీవు కనీసం నాలుగైనా తీసుకోవాలి. లేకపోతే బేటీలకు 'జోజ్' ఇవ్వడానికి చాలా ఇబ్బంది పడ్తావ్!" అన్నాడు కరీం నవ్వుతూ.

"అంతా అల్లానే చూసుకుంటాడు. అతనిదే భారం" అన్నాడు ఖాసిం రెండు చేతులూ ఎత్తి ఆకాశం వైపు చూపిస్తూ.

"నిజమేననుకో..మన ప్రయత్నం కూడా మనం చేయాలిగా".

"ఏం ప్రయత్నమో ఏమో! మీ కింకా వేయి రూపాయిలు బాకీ వున్నాను. ఇప్పడీ మూడువేలు ఎలా వుట్టించాలో తెలియటం లేదు" అన్నాడు ఖాసం నీళ్ళు నములుతూ.

"దాందేముందీ! నేనున్నది మీ అవసరాల్లో ఆదుకోవడానికేగా. రేపొచ్చి పట్టుకెళ్ళు" అన్నాడు కరీం.

ఖాసం కళ్ళకు అతను దేవదూతలా కన్పించాడు. అప్పు ఎలా అడగాలా? అని మధనపడ్తున్న తనకు శ్రమ లేకుండా అప్పను వరంలా ఇస్తుంన్నాడు కరీం.

'మీ దయ!" ఆనందంతో కొద్దిగా తల వొంచి అన్నాడు ఖాసిం.

"వచ్చేటప్పుడు నీ అరెకరం పొలం కాగితాలు పట్రావటం మర్చిపోవద్దు".

*** *** ***

సోమవారం సాయంత్రానికి దాదాపు మూడు వందల యూనిట్లు అమ్ముడు పోయాయి. ఒప్పందం ప్రకారం పదిశాతం లెక్కన తొంభై వేల రూపాయిలు కమిషన్ కింద కరీంకు ముట్టాయి.

మూడు వేలు కట్టినప్పటి నుంచీ ఖాసిం దిన చర్యలో మార్పొచ్చింది. పొలానికి వెళ్ళినప్పుడల్లా రోడ్డు ప్రక్కనున్న వేప చెట్టు కింద కూర్చుని గొర్రెల్ని చూడటం అలవాటుగా మారింది. అందునా అవి మేతకు వెళ్ళేటప్పుడో, మేత నుంచి తిరిగి వచ్చేటప్పుడో చూడటం, అవి ఒకదాని తర్వాత ఒకటి గుంటను దాటేటప్పుడు ఒక దాని తర్వాత ఒకటి పడటం, అలా ప్రతిసారీ పడటం, ప్రతి రోజూ పడటాన్ని చూడటం అతనికి సరదాగా వుంది.

ఒక రోజు వాటిని మేతకు తీసుకెళ్ళే వ్యక్తి దగ్గరకు వెళ్ళి—

"వీటిలో నా డబ్బుల్తో కొన్న గొర్రె ఏదీ?" అని అడిగాడు.

"అలా చెప్పటం కష్టం" అన్నాడా వ్యక్తి.

'పోనీ ఇందులో ఒక గొర్రెని నాదిగా అనుకోవచ్చా?'

"ఎందుకూ? ఈ గొర్రెల్ని పెంచటం, పోషించటం, అమ్ముకోవటం అంతా కంపెనీ బాధ్యత. ఆరేళ్ళ తర్వాత పదిహేను వేలు తీసుకోవటం వరకే మీ పని.

"నా తృప్తి కోసం" అన్నాడు ఖాసిం. ఓ వారం బ్రతిమాలుకున్నాక—

"చంపుతున్నావ్ కదా. నీ ఇష్టం. అదుగో, నుదుటి మీద నల్లమచ్చ వున్న గొర్రె చూశావూ! అదే నీదనుకో" అన్నాడు.

తన వెంట తెచ్చుకున్న ఎర్ర రిబ్బన్‌ను దాని మెడకు కట్టాడు ఖాసం. దాన్ని ఆప్యాయంగా నిమిరాడు. అతని కళ్ళకు గొర్రెలన్నీ తెల్లటి బొచ్చుతో కవకువ లాడుతోన్న పావురాల్లా కన్పిస్తున్నాయి.

అప్పటి నుంచీ ఆ గొర్రె మీద అతనికి ప్రత్యేక శ్రద్ధ ఏర్పడింది. అది గుంటను దాటేటప్పుడు "అన్నీ పడినా పర్లేదు. నువ్వు మాత్రం పడకూడదు. నువ్వు తెలివి గల గొర్రెవి" అని అరిచేవాడు అయినా అది పడేది.

ఆ గొర్రె సూడిదైనప్పుడు అతనికెంత సంబరమో! అది ఒక ఆడ గొర్రెను, మరో గొర్రె పోతునూ కనింది. అతనికి కలలో కూడా గొర్రెలే కన్పిస్తున్నాయి. తన గొర్రెల వల్ల ఆరేళ్ళలో డజన్ల కొద్దీ గొర్రెలు వుట్టినట్టు ఇస్లాంపేట నిండా ఎటు చూసినా గొర్రెలే. మందల కొద్దీ గొర్రెలు తలలు ఒంచుకుని ఒక దాన్ని ఒకటి తోసుకుంటూ.

బక్రీద్ మరో వారం వుండనగా అలవాటు కొద్దీ తన గొర్రెనూ, దాని పిల్లల్ని చూడడానికి వెళ్ళిన ఖాసింకు అక్కడ ఖాళీ స్థలం కన్పించింది. చుట్టూ బొంగుల్తో కట్టిన దడి కూడా లేదు.

మొదట అతనికేమీ అర్థం కాలేదు. తర్వాత మెల్లగా భయం ఆవరించింది. అతను రెండు కిలో మీటర్లు పరుగెత్తి కరీం ఇంటికి వెళ్ళాడు.



## నిర్మాతని కోర్టుకెక్కించిన పూజాబాత్రా!

పూజాబాత్రా తాను నటించిన 'శ్యామ్ ఘన్ శ్యామ్' సినిమాకు గాను రావల్సిన పైకం ఇవ్వలేదని ఆ సినిమా నిర్మాత, సుభాష్ ఘాయ్ తమ్ముడు అయిన అశోక్ ఘాయ్‌ని కోర్టుకు లాగింది. అసలే సినిమా సరిగా ఆడక నష్టాల్లో ఉన్న అశోక్ ఘాయ్ ఈ దెబ్బతో పూజా మీద కారాలు మిరియాలూ నూరుతూ నిర్మాతలందరికీ ఫోన్లు చేసి పూజాని సినిమాలో పెట్టుకోవద్దని చెప్తున్నాడట.

క్షణాల్లో ఈ వార్త ఇస్లాంపేట నిండా దావానలంలా వ్యాపించింది.

కరీం తన స్కూటర్ మీదా, మిగతా వాళ్ళు సైకిళ్ళ మీదా, కాళ్ళ మీదా పోలోమంటూ పాలాల్లో పడి పరుగెత్తారు. అక్కడ గొర్రెలు లేవని నిర్ధారించుకుని మళ్ళీ ఆఫీసు వైపు పరుగెత్తారు. రాత్రికి రాత్రే లారీల మీద సామాను వేయించి ఖాళీ చేసినట్టు తెలిసింది.

కరిం విభ్రాంతపోయాడు. ఇలా మోసం చేసి ఉడాయిస్తారని అతను ఊహించలేదు. తను ఒక్క యూనిట్ కూడా కొనకుండా మంచి పనే చేశాననుకున్నాడు. రాజకీయం నేర్పిన అతని బుర్ర చురుగ్గా ఆలోచిస్తోంది. ఇప్పుడు తన ముస్లిం సోదరుల విశ్వాసాన్ని పోగొట్టుకుంటే కౌన్సిలర్ కావడం కల్ల.

కరీ హడావిడిగా తన ఇంట్లో పెద్ద జంపఖానా పరిచి మీటింగ్ ఏర్పాటు చేశాడు.

"సోదరులారా! మనందరం మోసపోయాం. మీరు ఒక్కొక్కరూ ఒక్కో యూనిట్ కొన్నారు. నేను మొత్తం ఐదు యూనిట్లు కొన్నాను. అంటే పదిహేను వేలు. మీకన్నా అధికంగా మోసపోయింది నేనే" మొహంలో దుఃఖం కన్పించేలా మాట్లాడి అందరి వైపూ చూశాడు కరీం. వింటున్న అందరూ 'నిజమే కదా' అనుకున్నారు.

"ఇలాంటి పరిస్థితుల్లో మనం కలసికట్టుగా వుండాలి. ఒక్కో మతానికి ఒక్కో రకమైన ప్రోత్సాహక బహుమతి చూపి అందరి దగ్గరా



## నాగార్జున సరసన మాజీ విశ్వసుందరి

విశ్వసుందరి సుస్మితాసేన్‌తో కలిసి నటించిన మొదటి తెలుగు హీరో నాగార్జున అయితే ఇప్పుడు మాజీ విశ్వ సుందరి ఐశ్వర్యారాయ్‌తో కూడా మళ్లీ నాగార్జునే మొదటిసారిగా చేస్తున్నాడు. హిట్ చిత్రాల నిర్మాత అశ్వనీదత్ నిర్మించే ఈ చిత్రానికి మరో హిట్ దర్శకుడు జయంత్ దర్శకత్వం వహించే ఈ సినిమా గురించి పరిశ్రమలో అందరూ మాట్లాడుకుంటున్నారు.

దాదాపు అయిదు కోట్లు సంగ్రహించి ఉడాయించాడు వాడు. వాణ్ణి మనం వదలకూడదు. పోలీసు కంప్లెయింట్ ఇవ్వాలి. కోర్టుకీడ్వాలి

"అవును" అన్నట్టు తలలూపారు అందరూ.

"భాయియోం! మీరందరూ మీమీ పనుల్లో తీరిక లేకుండా వుంటారని నాకు తెలుసు. కోర్టుల చుట్టూ, పోలీసు స్టేషన్ల చుట్టూ మీరు తిరగలేరు. ఏమంటారు?" అంటటూ అందరి మొహాల్లోకి చూస్తూ ప్రశ్నించాడు.

వారంతా "అవును. నిజమే" అన్నట్టు సమాదానపు ప్రతి చూపు విసిరారు.

'అందుకే మీ అందరి తరవునా ఆ బాధ్యత కూడా నేనే నెత్తిన వేసుకుంటున్నాను. మీ శ్రేయోభిలాషిగా ఇది నాకు తప్పదు కదా! ఎటొచ్చీ కోర్టులూ పోలీసులూ అంటే కొంత ఖర్చవుతుంది. తలా వంద రూపాయిలు మొదటి విడతగా నా దగ్గర జమ చేయండి. అవసరాన్ని బట్టి మరలా చెబుతాను. అందరికీ సమ్మతమేనా?" అని,

"ఏం ఖాసం భాయ్! ఏమంటావ్?" అన్నాడు కరీం.

"మీరు కాక మా మంచి కోరే వారెవరున్నారు: మీ ఇష్టం" అన్నాడు తల వూపుతూ ఖాసిం

మిగతా మందంతా "మీ ఇష్టం" అన్నట్టు తల వూపింది.

# విన్నపాలు

ఎర్ర దీపం రక్తపు చిత్తడి మడుగులో కత్తులు నూరుతూ వాళ్ళు – భయం ఒక్కటే నిన్ను బతకనిస్తుంది సిగ్గు ఒక్కటే నిన్ను పురుషుణ్ణి చేస్తుంది – పాత్ ఫైండర్ ఎటు వెళ్తోందో చూస్తోంటారు వాళ్ళు – అయినా ఇదంతా నిన్ను బతికించటానికే – నీలిమందు శ్వాసిస్తోన్నపుడు నిద్దరోడుతూ నర్సన్లు ఊపిరికి కాస్త కిందో పైనో నేలనో పక్కలోనే లేమోలే – కుట్లు విప్పినా లోపల కట్లే కదా – ఆ తెలుపు వేళ్ళు నను నిద్రలో గొంతు నులిమితే బావుణ్ణు క్షుర డాక్టర్‌కేం తెలును పిర్రనెప్పి – కళ్ళ మొదళ్ళలో సూది కణం – ఇరు వేలావులా మరణపు శాలలో సన్నని సరళ రేఖ ఆనువత్రి – పడాలి భయపడాలి ఆశ్చర్య పడాలి – ఆ రోదసీ నౌక సీమా సమయాల్ని దాటి సమాజపు ఆక్సిజన్ సిలిండర్ నిండుకున్నప్పుడు ఏ అనుమానాస్పద స్థితిలో సంచరిస్తోందో దాని జేబుల్లో వెదికితే తెల్ల పావురాలేమన్నా దొరుకుతాయోనని అనుమానించాలి జీవితాన్ని కొంచెం కొంచెంగా నంజుకు తింటూ భయం భయంగా

–మో